ప్రజాజ్యోతి
వరంగల్
ములుగు,మహబూబాబాద్, జనగామ, జయశంకర్ భూపాలపల్లి, వరంగల్, హన్మకొండ
శుక్రవారం 12-12-2025 పేజీలు : 05



పోలింగ్ తీరుని పరిశీలించిన

## అబ్జర్వర్, కలెక్టర్

5 లో..



# పల్లె ఓటెత్తింది..

- ప్రశాంతంగా ముగిసిన మొదటి విడత సర్పంచ్ ఎన్నికల పోలింగ్, కౌంటింగ్
- ఓటు వేసేందుకు బారులు తీరిన జనం
- భారీ బందోబస్తు ఏర్పాట్లు చేసిన పోలీసులు

వరంగల్ : గ్రామపంచాయతీ తొలి విడత ఎన్నికల పోరు ప్రశాంతంగా ముగిసింది. చిదురుమదురు సంఘటనలు మినహా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోలేదు. తొలి విడతలో గ్రామాల్లోని పోలింగ్ కేంద్రాల్లో పోలీసులు భారీ బందోబస్తు నిర్వహించారు. ఐదు మండలాల్లోని 76 గ్రామాల్లో 700 మంది పోలీస్ సిబ్బందిని ఎన్నికల నిర్వహణకు ఉపయోగించారు. పోలింగ్ కేంద్రాల వద్ద ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రత్యేక దృష్టి పెట్టారు. 14 సమస్యాత్మక, 13 సున్నితమైన గ్రామాలుగా గుర్తించి ప్రత్యేక బందోబస్తును ఏర్పాటు చేశారు. పోలింగ్ కేంద్రాల వద్ద అభ్యర్థుల తరపున గెలుపు కోసం వారి అనుచరులు ప్రచారం నిర్వహిస్తుండగా పోలీసులు వెళ్లగొట్టడం వంటి సంఘటనలు చోటు చేసుకున్నాయి. పోలింగ్ కేంద్రం వద్ద పోలీసులు వృద్ధులను స్వయంగా వీల్‌చైర్‌లో తీసుకెళ్లి ఓటును వినియోగించుకునే అవకాశాన్ని కల్పించారు. గ్రామాల్లో ప్రశాంతంగా పోలింగ్ ముగియడంతో పోలీసులు ఊపిరి పీల్చుకున్నారు.

## ప్రశాంతంగా మొదటి విడత పోలింగ్ జిల్లాలో పోలింగ్ 83. 95 శాతం నమోదు

హనుమకొండ జిల్లా ఎన్నికల అధికారి జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ వెల్లడి



2 లో..

హనుమకొండ జిల్లా ప్రతినిధి,: డిసెంబర్ 11, (ప్రజా జ్యోతి):

గ్రామపంచాయతీ ఎన్నికల మొదటి విడత పోలింగ్ జిల్లాలోని మూడు మండలాల్లో గురువారం ప్రశాంతంగా ముగిసినట్లు హనుమకొండ జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ శబరీష్ తెలిపారు. హనుమకొండ జిల్లాలో మొదటి విడత గ్రామపంచాయతీ ఎన్నికలు భీమదేవరపల్లి, ఎల్కతుర్తి, కమలాపూర్ మండలాల్లో గురువారం ఉదయం ఏడు నుండి మధ్యాహ్నం ఒంటిగంట వరకు పోలింగ్ నిర్వహించారు.

# ప్రశాంతంగా మొదటి విడత పోలింగ్ జిల్లాలో పోలింగ్ 83. 95% నమోదు

## హనుమకొండ జిల్లా ఎన్నికల అధికారి జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ వెల్లడి



**హనుమకొండ జిల్లా ప్రతినిధి,: డిసెంబర్ 11, (ప్రజా జ్యోతి):** గ్రామపంచాయతీ ఎన్నికల మొదటి విడత పోలింగ్ జిల్లాలోని మూడు మండలాల్లో గురువారం ప్రశాంతంగా ముగిసినట్లు హనుమకొండ జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ శబరీష్ తెలిపారు. హనుమకొండ జిల్లాలో మొదటి విడత గ్రామపంచాయతీ ఎన్నికలు భీమదేవరపల్లి, ఎల్కతుర్తి, కమలాపూర్ మండలాల్లో గురువారం ఉదయం ఏడు నుండి మధ్యాహ్నం ఒంటిగంట వరకు పోలింగ్ నిర్వహించారు. ఉదయం నుండి మధ్యాహ్నం వరకు పోలింగ్ కావడంతో పోలింగ్ కేంద్రాలకు ఓటర్లు తరలివచ్చి తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. భీమదేవరపల్లి మండలంలో ఉదయం 7 గంటల నుండి 9 గంటల వరకు 21.73 పోలింగ్ శాతం నమోదు కాగా ఎల్కతుర్తి మండలంలో 18.66 పోలింగ్ శాతం, కమలాపూర్ మండలంలో 15.39 పోలింగ్ శాతం నమోదయింది. అదేవిధంగా ఉదయం 11 గంటల వరకు భీమదేవరపల్లి మండలంలో పోలింగ్ శాతం 55.46 నమోదు కాగా, ఎల్కతుర్తి మండలంలో 50.18 పోలింగ్ శాతం, కమలాపూర్ మండలంలో పోలింగ్ 43.49% నమోదయింది. మధ్యాహ్నం ఒంటిగంట వరకు భీమదేవరపల్లి మండలంలో 82.61 పోలింగ్ శాతం నమోదవగా, ఎల్కతుర్తి మండలం లో 86.17 పోలింగ్ శాతం, కమలాపూర్ మండలంలో 72.75 పోలింగ్ శాతం నమోదయిందన్నారు. హనుమకొండ జిల్లాలో మొదటి విడతలో నిర్వహించిన గ్రామపంచాయతీ ఎన్నికలలో భాగంగా మూడు మండలాలకు సంబంధించి మొత్తం 83.95 పోలింగ్ శాతం నమోదైనట్లు వెల్లడించారు. మూడు మండలాల్లో పోలింగ్ ప్రశాంతంగా సాగినట్లు తెలిపారు. పోలింగ్ కేంద్రాల వద్ద ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. పోలింగ్ ప్రక్రియ ప్రశాంత వాతావరణంలో సాగినట్లు పేర్కొన్నారు. పోలింగ్ కేంద్రాల వద్ద పటిష్ట పోలీస్ బందోబస్త్ నిర్వహించారు. **మండలాల వారిగా ఓటర్లు..నమోదు అయిన పోలింగ్ శాతం.** భీమదేవరపల్లి మండలంలో మొత్తం ఓటర్లు 40,897 మంది ఉండగా, 33,783 మంది ఓటు హక్కు వినియోగించుకున్నారు. 82.61 శాతం నమోదు అయింది. ఎల్కతుర్తి మండలంలో మొత్తం ఓటర్లు 31915 మంది ఉండగా, 37,621 మంది ఓటు హక్కు వినియోగించుకున్నారు. 86.55 శాతం నమోదు అయింది. కమలాపూర్ మండలంలో మొత్తం ఓటర్లు 55,839 మంది ఉండగా, 46,599 మంది ఓటు హక్కు వినియోగించుకున్నారు. 83.45 శాతం నమోదు అయినట్లు కలెక్టర్ వెల్లడించారు.



# సిగరెట్టు 'దూరం వెళ్లి తాగమన్నందుకు దాడి'

## హెూటల్ యజమానిపై గుర్తు తెలియని వ్యక్తులు దాడి

**ఆత్మకూరు, డిసెంబర్ 11 (ప్రజాజ్యోతి):** సిగరెట్టు పొగ వస్తుంది 'దూరం వెళ్లి తాగమన్నందుకు హెూటల్ నడుపుతున్న దంపతులపై ఇద్దరు గుర్తు తెలియని యువకులు దాడికి పాల్పడ్డారు. ఈ సంఘటన హనుమకొండ జిల్లా ఆత్మకూరు మండలం నీరుకుళ్ళ క్రాస్ రోడ్డు వద్ద జాతీయ రహదారిపై జరిగింది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. నీరుకుళ్ల గ్రామానికి చెందిన అర్షం రాజ్ కుమార్ దంపతులు గత కొంత కాలం నుండి నీరుకుళ్ల క్రాస్ వద్ద జాతీయ రహదారి 163 పై హెూటల్ నడుపుకుంటున్నారు.



గురువారం ఇద్దరు గుర్తు తెలియని వ్యక్తులు వారి హెూటల్ కు వచ్చి సిగిరెట్లు తీసుకొని తాగుతుండగా ఇక్కడ తాగవద్దని రాజ్ కుమార్ వారి భార్య చెప్పింది. కోపానికి వచ్చిన గుర్తు తెలియని వ్యక్తులు ఎందుకు అమ్ముతున్నారని..? కర్రలతో తల పై కొట్టడంతో తల పగిలింది. మొఖం పై కొట్టరని, ముక్కు పై బలంగా కొట్టారని బాధితుడు వెల్లడించాడు. బాధితుని ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తునట్టు స్టేషన్ అధికారులు తెలిపారు. పట్ట పగలే జాతీయ రహదారి పై దాడి జరుగడంతో స్థానికులు ఆందోళన చెందుతున్నారు.

# వెంకటేశ్వర్ల పల్లి గ్రామంలో బిఆర్ఎస్ సర్పంచ్ అభ్యర్థి గెలుపు

**నడి కూడ డిసెంబర్ 11 (ప్రజాజ్యోతి) :** పంచాయతీ ఎన్నికలు మొదటి విడతలో నడి కూడ మండలం వెంకటేశ్వర్లపల్లి గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ బలపరిచిన పెండ్యాల మహేందర్ రెడ్డి గెలుపొందడం జరిగింది. ఆయనపై బిజెపి నుండి వంగ మల్లికార్జున్, కాంగ్రెస్ బలపరిచిన అభ్యర్థి అంజిరెడ్డి పై మహేందర్ రెడ్డి 274 ఓట్ల మెజార్టీతో ఘన విజయం సాధించారు. వార్డు సభ్యులుగా 5గురు బిఆర్ఎస్ బలపరిచిన అభ్యర్థులు, 4గురు కాంగ్రెస్ బలపరిచిన అభ్యర్థులు, ఒకరు బిజెపి వార్డు నెంబర్లు గా గెలుపొందడం జరిగింది. ఉప సర్పంచ్ గా మందాటి రాజు ను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది



బిఆర్ఎస్ గెలవడంతో వెంకటేశ్వర్ల పల్లి గ్రామంలో పార్టీ శ్రేణులు సంబరాలు జరుపుకున్నారు.

# దళిత క్రైస్తవ రౌండ్ టేబుల్ సమావేశానికి హాజరైన రమేష్ వర్మ



**ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్ (ప్రజాజ్యోతి):** హన్మకొండ హరిత హెూటల్ లో దళిత క్రైస్తవ రౌండ్ టేబుల్ సమావేశం జరిగింది. ఈ సమావేశానికి తెలంగాణ ప్రజాసేన వ్యవస్థాపకుడు బొమ్మకంటి రమేష్ వర్మ హాజరై మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన దళిత క్రైస్తవ ఐక్య రౌండ్ టేబుల్ సమావేశానికి ప్రజా సంఘాల నాయకులు హాజరైనందుకు ధన్యవాదాలు తెలిపారు. అనంతరం రమేష్ వర్మ మాట్లాడుతూ..ఉమ్మడి వరంగల్ జిల్లాలు అందరూ పాస్టర్లు కలిసి అందరూ ఐకమత్యంగా ఉండాలని, ఎవరికి సమస్య వచ్చిన అందరూ కలిసి పోరాడాలని క్రైస్తవ కుటుంబాలను కాపాడుకోవాల్సిన బాధ్యత మనపై ఉందని అన్నారు. క్రైస్తవులు అందరం కలిసి ముందుకుసాగాలని ప్రతి విషయంపై కలిసిరావాలని మనం హక్కుల గురించి కలిసి పోరాడాలని తెలంగాణ ప్రజా సేన వ్యవస్థాపకుడు బొమ్మ కంటి రమేష్ వర్మ కోరారు. ఈ కార్యక్రమంలో దళిత క్రైస్తవ ఐక్య వేదిక వ్యవస్థాపకుడు ఈర్ల కుమార్ మాదిగ,గాలి వినోద్ కుమార్ ఆర్పిఐ పార్టీ ప్రెసిడెంట్,జై భీమ్ టీవీ న్యూస్ ఫౌండర్ అండ్ చైర్మన్ బరిగల శివ, రాజేందర్ డిబిఎస్ సింగారపు సునీల్ జిల్లా కోఆర్డినేటర్ సుంక రవి, హన్మకొండ జిల్లా ఇంచార్జి నల్ల శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాలో మొదటి విడత ఎన్నికల ప్రక్రియ పూర్తి

## 87.33 శాతం పోలింగ్ నమోదు

### జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్

**జనగామ జిల్లా ప్రతినిధి, డిసెంబర్ 11( ప్రజాజ్యోతి ) :** 2వ సాధారణ పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో జిల్లాలో మొదటి విడత ఎన్నికల ప్రక్రియ ప్రశాంతంగా పూర్తి చేయడం జరిగిందని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ తెలిపారు. గురువారం జిల్లాలోని ఘన్పూర్, చిల్పూర్, రఘునాథ్ పల్లి, జాఫర్గడ్, లింగాల గణపురం మండలంలో జరిగిన మొదటి విడుద ఎన్నికల సందర్భంగా 87.33 శాతం పోలింగ్ నమోదు అయ్యిందన్నారు. జిల్లాలో పంచాయతీ ఎన్నికలు పకడ్బందీగా జరిగేందుకు పూర్తి స్థాయిలో చర్యలు తీసుకోవడం జరిగిందని తెలిపారు. మొదటి విడత ఎన్నికల ప్రక్రియలో సూక్ష్మ పరిశీలకులు, ఫ్లయింగ్ స్క్వాడ్, మండల పరిషత్ అభివృద్ధి అధికారులు, పంచాయతీ, కార్యదర్శులు, పోలీస్ సిబ్బంది, పోలింగ్ అధికారులు సమన్వయంతో సమర్ధవంతంగా విధులు నిర్వహించారని తెలిపారు. ఎలాంటి ఇబ్బందులు తలెత్తే అవకాశం లేకుండా పారదర్శకమైన ఎన్నికలు నిర్వహించడం జరిగిందని తెలిపారు. ఈ నెల 14, 17 తేదీలలో జరగనున్న 2వ, 3వ విడతల ఎన్నికలను కూడా అధికారులు ప్రశాంత వాతావరణంలో జరిగే విధంగా సమన్వయంతో కృషి చేయాలని తెలిపారు.



## గ్రామ పంచాయతీ ఎన్నికలలో రిటర్నింగ్ ఆఫీసర్ల పాత్ర అత్యంత కీలకం

**అదనపు కలెక్టర్ పింకేష్ కుమార్**



**జనగామ జిల్లా ప్రతినిధి, డిసెంబర్ 11 (ప్రజాజ్యోతి) :** గ్రామ పంచాయతీ ఎన్నికలలో రిటర్నింగ్ ఆఫీసర్ల పాత్ర అత్యంత కీలకం అని అదనపు కలెక్టర్ పింకేష్ కుమార్ అన్నారు. గురువారం జనగాం జిల్లా కలెక్టరేట్ ఐ.డి.ఓ.సి లో నిర్వహించిన గ్రామ పంచాయతీ ఎన్నికలు 3వ దశ రిటర్నింగ్ ఆఫీసర్స్ శిక్షణ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ పింకేష్ కుమార్ పాల్గొన్నారు. ఈ శిక్షణ కార్యక్రమంలో ఆర్.ఓ లకు పోలింగ్ రోజు నిర్వహణ, లెక్కింపు విధానం, రికార్డ్ నిర్వహణ, సున్నిత అతిసున్నిత కేంద్రాల నిర్వహణ, భద్రతా చర్యలు వంటి ఎన్నికల కీలక అంశాలపై మార్గదర్శకాలను తెలిపారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతు గ్రామ పంచాయతీ ఎన్నికలలో రిటర్నింగ్ ఆఫీసర్ల పాత్ర అత్యంత కీలకమని, ప్రతి దశలో చట్టబద్ధంగా, సంపూర్ణ పారదర్శకతతో, నిష్పాక్షికంగా పనిచేయడం ద్వారా ఎన్నికల నిర్వహణను విజయవంతం చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డి.ఎల్.పి.ఓ జనగాం, మాస్టర్ ట్రైనర్స్ ఎన్నికల విభాగ సిబ్బంది పాల్గొన్నారు.

## గ్రామ పంచాయతీ ఎన్నికల నిర్వహణపై అవగాహన కల్పించడం మాస్టర్ ట్రైనర్లు

**చెన్నారావుపేట ప్రిసైడింగ్ అధికారులకు శిక్షణ: పారదర్శక ఎన్నికలు,నూరు శాతం ఓటింగ్ పై దృష్టి.**



**చెన్నారావుపేట డిసెంబర్ 11 (ప్రజా జ్యోతి) :** చెన్నారావుపేట గ్రామపంచాయతీ ఎన్నికల నిర్వహణలో భాగంగా చెన్నారావుపేట మండల కేంద్రంలోని రైతు వేదిక నందు ప్రిసైడింగ్ అధికారులకు గురువారం శిక్షణ సమావేశం జరిగింది. మాస్టర్ ట్రైనర్లు పిన్నింటి బాలాజీ రావు, చిప్ప పరమేశ్వర్ ఆధ్వర్యంలో శిక్షణ జరిగింది.ఈ సమావేశానికి ఎంపీడీవో వెంకట శివానంద్ అధ్యక్షత వహించారు. మండల స్పెషల్ ఆఫీసర్ డాక్టర్ బాలకృష్ణ, తహసిల్దార్ దిలావర్ అబీద్ అలీ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు.స్పెషల్ ఆఫీసర్ డాక్టర్ బాలకృష్ణ మాట్లాడుతూ..ఎన్నికల అధికారులు తమ విధులపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని, ఎన్నికలను పారదర్శకంగా నిర్వహించాలని సూచించారు. నూరు శాతం ఓటింగ్ పై దృష్టి పెట్టాలన్నారు. తహసిల్దార్ దిలావర్ అబీద్ అలీ మాట్లాడుతూ.. ఎన్నికల నిబంధనలు, ఎన్నికల కోడ్‌ను పక్కాగా అమలు చేయాలని, ఓటర్లు స్వేచ్ఛగా ఓటు వేసే వాతావరణాన్ని కల్పించాలని తెలిపారు. ఎంపీడీవో వెంకట శివానంద్ అధికారులు సమన్వయంతో పనిచేసి ఎన్నికలను సజావుగా నిర్వహించాలని సూచించారు.శిక్షణలో భాగంగా మాస్టర్ ట్రైనర్లు పిన్నింటి బాలాజీ రావు ఓటింగ్ విధానంపై, చిప్ప పరమేశ్వర్ ఎన్నికల ప్రక్రియ, పోలింగ్ కేంద్రాల ఏర్పాటు, ఓటింగ్ విధానం, బ్యాలెట్ బాక్స్ ల నిర్వహణ, ఓట్ల లెక్కింపు తదితర అంశాలపై అధికారులకు సమగ్ర అవగాహన కల్పించారు. శిక్షణలో పాల్గొన్న అధికారులు ఎన్నికల నిర్వహణలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు తెలిపారు. ఫారాలు నింపాల్సిన విధానంపై అవగాహన కల్పించారు.

## ములుగు జిల్లాలో మొదటి ఫేజ్ పోలింగ్ పూర్తి

**- మొత్తం 60,361 ఓట్లలో పోలైన ఓట్లు 47,472- జిల్లాలో మొదటి విడత పోలింగ్ శాతం 78.65**




**ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్ (ప్రజాజ్యోతి):** గ్రామపంచాయతీ ఎన్నికల నేపథ్యంలో మొదటి ఫేజ్ ఎన్నికల పోలింగ్ గురువారం ఉదయం 7గంటల నుండి మధ్యాహ్నం 1 గంట వరకు కొనసాగింది.పోలింగ్ 78.65 శాతం నమోదు అయింది. గోవిందరావుపేట,తాడ్వాయి, ఏటూరునాగారం మండలాల్లో గురువారం పోలింగ్ నిర్వహించారు. మూడు మండలాల్లో కలిపి మొత్తం 60,361 ఓట్లు ఉండగా, 47,472 పోల్ అయ్యాయి. మధ్యాహ్నం ఒంటి గంట వరకు 78.65 శాతం పోలింగ్ నమోదైంది.మండలాల వారిగా ఓటర్లు.. నమోదు అయిన పోలింగ్ శాతం ఈ విధంగా ఉంది.గోవిందరావుపేట మండలంలో మొత్తం ఓటర్లు 20,402 మంది ఉండగా 15,501 మంది మాత్రమే ఓటు హక్కు వినియోగించుకున్నారు. 75.98 శాతం నమోదు అయింది. తాడ్వాయి మండలంలో మొత్తం ఓటర్లు 16,680 మంది ఉండగా,13,928మందిఓటుహక్కువినియోగించుకున్నారు.83.5 0 శాతం నమోదైంది.ఏటూరు నాగారం మండలం లో మొత్తం ఓటర్లు 23,279 మంది ఉండగా, 18,043 మంది ఓటు హక్కు వినియోగించుకున్నారు. 77.51 శాతం నమోదు అయిందని అధికారులు వెల్లడించారు.కాగా పోలింగ్ సరళిని జిల్లా కలెక్టర్ దివాకర, జిల్లా ఎన్నికల అబ్జర్వర్ పలు పోలింగ్ కేంద్రాలను సందర్శించి పరిశీలించారు.



## కాంగ్రెస్ ప్రభుత్వంలో వైద్యం అస్తవ్యస్తం

**ములుగు ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో వైద్యుల నిర్లక్ష్యం**

**ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్ (ప్రజాజ్యోతి):** ములుగు జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి మరోసారి వైద్య



సేవల నాణ్యతపై చర్చకు దారి తీసింది.మల్లంపల్లి మండల కొడిశెలకుంట గ్రామ పంచాయతీ పరిధిలోని మాన్సింగ్ తండాకు చెందిన బాదావత్ సంగీత అక్టోబర్ 16న ప్రసవం కోసం ఈ ఆసుపత్రిలో చేరగా, పెద్ద ఆపరేషన్ అనంతరం పాపకు జన్మనిచ్చింది.సాధారణంగా సురక్షిత వాతావరణంలో ప్రసవం జరిగిందని భావించిన కుటుంబ సభ్యులు అక్టోబర్ 20న ఆమెను డిశ్చార్జ్ చేసుకున్నారు.అయితే డిశ్చార్జ్ అనంతరం గాయం మానకపోవడం,కుట్లు తెరుచుకోవడం, దుర్వాసనతో కూడిన వ్యర్థ పదార్థం బయటకు రావడం వంటి సమస్యలు ఒక్కొకటిగా బయటపడటంతో కుటుంబం తీవ్ర ఆందోళనకు గురైంది. చివరకు హుటాహుటిన హన్మకొండలోని ఓ ప్రైవేట్ ఆసుపత్రికి తరలించారు. అక్కడ వైద్యులు గాయం తీవ్ర స్థాయిలో ఉందని సూచించడంతో కేసు జాగ్రత్తగా నిర్వహించాల్సిన పరిస్థితి ఏర్పడింది.ఈ పరిణామం కుటుంబాన్ని మాత్రమే కాదు స్థానికులనూ కదిలించింది.బాధిత కుటుంబ సభ్యులు మాట్లాడుతూ.. ప్రభుత్వ పథకాలు అందుకోవడమే కాక,పెద్ద ఆసుపత్రిలో మంచి సేవలు లభిస్తాయనే ఆశతో ములుగు ఏరియా ఆసుపత్రిని ఎంచుకున్నాం.కానీ చికిత్సలో నిర్లక్ష్యం స్పష్టంగా కనిపించిందని,ఇది పేదల ప్రాణాలకు ప్రమాదం కలిగించే వ్యవహారమని ఆరోపించారు. ఈ ఘటనపై స్థానిక ప్రజల్లో అసంతృప్తి పెరుగుతోంది. ఏరియా ఆసుపత్రిలో సకాలంలో వైద్యసిబ్బంది అందుబాటులో లేకపోవడం, పరికరాల కొరత,కేసులపై సరైన పర్యవేక్షణ లేకపోవడం తరచూ వినిపించే ఫిర్యాదులు.వైద్య సేవలు మెరుగుపరచాల్సిన అవసరం ఉన్న ఈ ఆసుపత్రి నిర్లక్ష్యంతో ప్రజలు ప్రైవేట్ ఆసుపత్రులపై ఆధారపడాల్సి వస్తోందని వారు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ఆరోగ్య హక్కు ప్రతి పౌరుడికీ మౌలికమైనదని గుర్తుచేస్తూ, పేదలు ఆధారపడే ప్రభుత్వ ఆసుపత్రిలో ఇలాంటి లోపాలు జరిగినప్పుడు ప్రభుత్వం తక్షణమే విచారణ జరిపి,బాధ్యులపై చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.ప్రజా ఆరోగ్య సేవలపట్ల ప్రభుత్వ నిబద్ధతను పరీక్షించే ఘటనగా ఇది నిలిచిందని స్థానికులు భావిస్తున్నారు.

## పోలింగ్ తీరుని పరిశీలించిన అబ్సర్వర్, కలెక్టర్



**జనగామ జిల్లా ప్రతినిధి, డిసెంబర్ 11 (ప్రజాజ్యోతి) :** మొదటి విడత గ్రామపంచాయతీ ఎన్నికల పోలింగ్ లో భాగంగా చిల్పూర్, స్టేషన్ఘన్పూర్, రఘునాథపల్లి, జాఫర్గడ్, లింగాల ఘణపురం మండలాల్లో జరుగుతున్న మొదటి విడత పోలింగ్ తీరుని ఎన్నికల అబ్సర్వర్ రవి కిరణ్, జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ గురువారం పోలింగ్ సరళిని క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. కలెక్టరెట్ నుండి వెబ్ కాస్టింగ్ ద్వారా వివిధ మండలాల పోలింగ్ సరళిని పరిశీలించారు. అనంతరం లింగాల ఘనపూర్ మండలం నెల్లుట్ల, రఘునాథ్ పల్లి మండలం నిడిగొండ గ్రామ పంచాయతీ పరిధిలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాన్ని సందర్శించారు. ఓటరు జాబితాలో ఓటర్ల క్రమ సంఖ్య సరిచూసుకొని ఓటింగ్ ప్రక్రియను నిర్వహించాలని ప్రిసైడింగ్ అధికారులకు సూచించారు. పోలింగ్ నిర్వహణను, ఏర్పాట్లను పరిశీలించి సిబ్బంది కి తగు సూచలను ఇచ్చారు. ఆయా పోలింగ్ కేంద్రాల్లో ఓటింగ్ శాతం ఎప్పటికప్పుడు నిర్దేశిత ఫార్మాట్లో నమోదు చేయాలనీ స్టేజ్ 2 రిటర్నింగ్ అధికారిని ఆదేశించారు. మధ్యాహ్నం ఒంటి గంటలోపు పోలింగ్ కేంద్రం ఆవరణలో ఓటు వేసేందుకు క్యూలో ఉన్న వారందరికీ ఓటు సద్వినియోగం చేసుకునేందుకు అవకాశం కల్పించాలన్నారు. కాగా ఉదయం 9 గంటల వరకు 20.99 శాతం పోలింగ్ 11 గంటల వరకు 47. 92 శాతం పోలింగ్ నమోదు అయ్యింది.

# పోలింగ్ కేంద్రాన్ని పరిశీలించిన అదనపు కలెక్టర్ పింకేష్ కుమార్



**జనగామ జిల్లా ప్రతినిధి, డిసెంబర్ 11 ( ప్రజాజ్యోతి) :** ఘనపూర్ స్టేషన్ మండలంలోని రాఘవాపూర్ పోలింగ్ కేంద్రాన్ని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ పింకేష్ కుమార్ గురువారం పోలింగ్ సందర్భంగా పరిశీలించారు. పోలింగ్ కేంద్రంలో నిర్వహణ, మౌలిక వసతులు, సిబ్బంది విధులు, భద్రతా ఏర్పాట్లను ఆయన సమగ్రంగా సమీక్షించారు. పరిశీలన సందర్భంగా అదనపు కలెక్టర్ ప్రిసైడింగ్ అధికారులకు సూచిస్తూ ఓటరు జాబితాలో ఓటర్ల క్రమ సంఖ్యను సరిచూసుకొని, ఎన్నికల నియమావళి ప్రకారం ఓటింగ్ ప్రక్రియను ఖచ్చితంగా నిర్వహించాలని ఆదేశించారు. ఈ పరిశీలన కార్యక్రమంలో ఎం.పి.డి.ఓ, ఆర్.ఓ, ఎం.పి.ఓ లైన్ డిపార్ట్‌మెంట్ అధికారులు పాల్గొన్నారు.

# తల్లి గెలుపు కోసం కుమారుడి ప్రచారం

**చెన్నారావుపేట, డిసెంబర్ 11 (ప్రజా జ్యోతి):** తన తల్లి గెలుపు కోసం కుమారుడు గ్యాస్ స్టవ్ తో ఇంటింటి ప్రచారం నిర్వహిస్తున్నాడు. మండలంలోని అమీనాబాద్ గ్రామానికి చెందిన మొగులోజు లలిత నాగేంద్ర చారి సర్పంచ్ ఎన్నికలలో 5వ వార్డు సభ్యురాలిగా పోటీ చేస్తుంది. ఆమెకు గ్యాస్ స్టవ్ గుర్తు రావడంతో తన కుమారుడు ఒకటవ తరగతి చదువుతున్న తనుష్ గ్యాస్ స్టవ్ ను చేత పట్టుకొని ఇంటింటికి తిరుగుతూ గ్యాస్ స్టవ్ గుర్తుకు ఓటు వేసి తనతల్లినిగెలిపించాలని కోరుతున్న తీరు పలువురిని ఆకట్టుకుంటుంది.



# స్థానిక సంస్థల ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థులను ఆశీర్వదించండి

**ఎమ్మెల్సీ సిరికొండ మధుసూదనాచారి**



**టేకుమట్ల డిసెంబర్ 11 ప్రజాజ్యోతి న్యూస్ :** స్థానిక సంస్థలఎన్నికల ప్రచారంలో భాగంగా మండలంలోని వెంకట్రావుపల్లి,టేకుమట్ల,రామకృష్ణాపూర్(టి),గ్రామాలల్లో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థులను అకాండ మెజార్టీ తో గెలిపించాలని ఎమ్మెల్సీ మధుసూదనాచారి అన్నారు.వివిధ గ్రామాలల్లో నాయకులు గ్రామ ప్రజలు కోలాటలతో స్వాగతం పలికారు.అనంతరం వారు మాట్లాడుతూతెలంగాణ ఏర్పడిన తర్వాత కొత్తగా జిలాలు,మండలాలు, గ్రామపంచాయతీలు, ఏర్పాటుచేసి అభివృద్ధి కార్యక్రమాలు ప్రజలకు సంక్షేమ పథకాలు రైతులకు భరోసా కల్పించిన ప్రభుత్వం బిఆర్ఎస్ ప్రభుత్వం గ్రామాలు అభివృద్ధి జరగాలంటే బిఆర్ఎస్ సర్పంచ్ లను అధిక మెజార్టీ తో గెలిపించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసిఆదిసునీతరఘు,బందెలనరేష్,బొడ్డుసదానందం,వరదచారి,నేరెళ్ల శ్రీనివాస్, నిమ్మల స్వామి,ఎంబాడి రాజు, అభి రాజు,రమేష్, మల్లికార్జున్,శ్రీనివాస్,తదితరులు పాలుగోన్నారు.

# కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థులను గెలిపించండి



**టేకుమట్ల డిసెంబర్ 11 ప్రజాజ్యోతి న్యూస్ :** స్థానికసంస్థలఎన్నికలప్రచారంలోభాగంగాటేకుమట్లమండలంలో నిరాఘవపూర్,గర్మిల్లపల్లి,బోర్లపల్లి,ద్వారకపేట,వంగిడిపల్లి,టేకుమట్ల,రామకృష్ణాపూర్(టి),అంకుషాపూర్,సుబ్బక్కపల్లి,వెల్లంపల్లి,ఎంపేడు గ్రామాలలో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థుల గెలుపు కొరకు భూపాలపల్లి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బట్టు కరుణాకర్,ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు,ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఎమ్మెల్యే కు ఆయా గ్రామాలలోనాయకులు గ్రామస్తులుశాలువాకప్పి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డి ప్రజా ప్రభుత్వం ఏర్పడిన రెండేళ్లలోనే అభివృద్ధి సంక్షేమ పథకాలను అమలు చేసినట్లు తెలిపారు.గ్రామాలలో నాయకులు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల గెలుపు కొరకు కలిసికట్టుగా పనిచేయాలని అన్నారు.కాంగ్రెస్ పాలనలో ప్రజలే పాలకులని ప్రజా సంక్షేమం కోసం ప్రజా ప్రభుత్వం కృషి చేస్తుందని అన్నారు. భూపాలపల్లినియోజకవర్గంలో అన్ని గ్రామాలలో వివిధ అభివృద్ధి సంక్షేమ పథకాలను అమలు చేసినట్లు తెలిపారు. గ్రామాలలో కాంగ్రెస్ అభ్యర్థుల ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఎమ్మెల్యే కోరారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధికార ప్రతినిధి గాజర్ల అశోక్,మండల అధ్యక్షులు కోటగిరి సతీష్ గౌడ్,మాజీ జెడ్పిటిసి పులి తిరుపతిరెడ్డి,దొంతుల శ్రీనివాస్,దాసారపు సదానందం, తదితరులు పాల్గొన్నారు.

# పోస్టల్ బ్యాలట్ ఫెసిలిటియేషన్ కేంద్రాల ఏర్పాటు

**జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్**

**జనగామ జిల్లా ప్రతినిధి, డిసెంబర్ 11 ( ప్రజాజ్యోతి) :** రెండవ విడత పోలింగ్ కి సంబందించిన మండలాల్లో శుక్రవారం పోస్టల్ బ్యాలట్ ఫెసిలిటియేషన్ కేంద్రాల ఏర్పాటు చేయనున్నట్లు జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ గురువారం ఒక ప్రకటన లో తెలిపారు. జనగామ ఎంపీడీవో ఆఫీస్, నర్మెట్ట ఎంపీడీవో ఆఫీస్, తరిగొప్పుల లోని రైతు వేదిక, బచ్చన్నపేట ఎంపీడీవో ఆఫీస్ లో ఏర్పాటు చేసే ఈ కేంద్రాలలో ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు పోలింగ్ విధులు నిర్వహిస్తున్న అధికారులు తమ ఓటు హక్కు ను వినియోగించు కోవచ్చన్నారు. అలాగే మూడవ విడత ఎన్నికలకు సంబందించి ఈ నెల 15 న దేవరప్పుల, పాలకుర్తి, కొడకండ్ల మండలాల్లోని ఎంపీడీఓ ఆఫీసుల్లో పోస్టల్ బ్యాలట్ ఫెసిలిటియేషన్ కేంద్రాలను ఏర్పాటు చేయనున్నట్లు కలెక్టర్ తెలిపారు. ఎన్నికల విధులకు సంబందించిన ఆర్డర్ కాపీతో పాటు, ఓటర్ ఐడి కార్డు, ఫామ్ 14 ని తీసుకెళ్లి పోస్టల్ బ్యాలట్ కి దరఖాస్తు చేసుకోవచ్చన్నారు.

# రేగొండ మండలంలోని కనపర్తి గ్రామంలో సర్పంచ్ గా అన్నారపు సువర్ణ-రాజు గెలుపు

**ప్రజా జ్యోతి రేగొండ డిసెంబర్ 11:** కనపర్తి గ్రామపంచాయతీలో జరిగిన ఎన్నికలు శాంతియుతంగా, పారదర్శకంగా ప్రజాస్వామ్య స్ఫూర్తితో ముగిశాయి. కనపర్తి గ్రామంలో ఉదయం నుంచే ఓటర్లు పెద్ద సంఖ్యలో పోలింగ్ కేంద్రాలకుతరలివచ్చితమఓటు హక్కును వినియోగించుకున్నారు. తాజా ఓట్ల లెక్కింపులో అన్నారపు సువర్ణ రాజు భారీ మెజారిటీతో ముందంజ వేసి సర్పంచ్ పదవిని కైవసం చేసుకున్నారు ఎన్నికల్లో అన్నారపు సువర్ణ రాజు గెలవడం పట్ల గ్రామస్తులు సంతోషం వ్యక్తం చేశారు. గ్రామాభివృద్ధి కేంద్రంగా అన్ని వర్గాల ప్రజలను కలుపుకొని సుస్థిరాభివృద్ధి జరగాలని వారు ఆశాభావం వ్యక్తం చేశారు.



# బాల్య వివాహ రహిత భారతదేశంపై ప్రత్యేక అవగాహన కార్యక్రమం

**చెన్నారావుపేట ఉన్నత పాఠశాలలో బాల్ విహాహ్ ముక్త్ భారత్ పై ప్రత్యేక అవగాహన కార్యక్రమం**




**చెన్నారావుపేట డిసెంబర్ 11 ( ప్రజా జ్యోతి):** చెన్నారావుపేట మండల కేంద్రంలోని స్థానిక ఉన్నత పాఠశాలలో వంద రోజుల అవగాహన కార్యక్రమంలో భాగంగా గురువారం రోజు బాల్ విహాహ్ ముక్త్ భారత్ (బాల్య వివాహ రహిత భారతదేశం) పై ప్రత్యేక అవగాహన కార్యక్రమం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య వక్తగా జిల్లా మహిళా సాధికారిక కేంద్రం నుండి జెండర్ స్పెషలిస్ట్ రమాదేవి హాజరై విద్యార్థులు, ఉపాధ్యాయులనుద్దేశించి ప్రసంగించారు. బాలల హక్కులు, పిల్లల అక్రమ రవాణా, మరియు బాల్య వివాహాల చట్టం గురించి ఆమె వివరించారు. ముఖ్యంగా అమ్మాయికి 18 ఏళ్లు, అబ్బాయికి 21 ఏళ్లు నిండకముందే వివాహం చేయడం చట్టరీత్యా నేరం అని బాల్య వివాహాల వల్ల కలిగే నష్టాలు మరియు శిక్షల గురించి స్పష్టం చేశారు.అలాగే 1098 చైల్డ్ హెల్ప్‌లైన్, సైబర్ నేరాలు, మిషన్ వాత్సల్య, ఫోక్సో చట్టం, బేటీ బచావో బేటీ పడావో, మరియు లింగ సమానత్వంపై అవగాహన కల్పించారు. రమాదేవి గారు ఉపాధ్యాయులకు (పోష్) చట్టం 2013 గురించి వివరిస్తూ అంతర్గత ఫిర్యాదుల కమిటీ లోకల్ కంప్లైంట్ కమిటీ మరియు షీ-బాక్స్ పోర్టల్ ఉపయోగాలను తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఇన్చార్జి హెడ్మాస్టర్ పోలేపల్లి రవి,ఉపాధ్యాయులు కిషోర్, శ్రీనివాస్ రెడ్డి, కౌసర్ మరియు ఆఫీసు సిబ్బంది రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# రెండో విడత మండలాలలో పటిష్ట ఎన్నికల ఏర్పాట్లు చేయాలి

**రెండో విడత ఎన్నికలు ధర్మసాగర్, హసన్ పర్తి, ఐనవోలు,వేలేరు,పరకాల ఎంపీడీవోలతో,కలెక్టర్ టెలీ కాన్ఫరెన్స్**

**హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్**

**హనుమకొండ: డిసెంబర్ 11(ప్రజాజ్యోతి):** రెండో విడత గ్రామ పంచాయతీ ఎన్నికలు జరిగే జిల్లాలోని ఐదు మండలాల్లో డిస్ట్రిబ్యూషన్ రిసెప్షన్ సెంటర్లలో పటిష్ట ఏర్పాట్లను త్వరగా పూర్తి చేయాలని హనుమకొండ జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ స్నేహ శబరీష్ ఎంపీడీవోలను ఆదేశించారు.గురువారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ నుండి ఈ నెల 14వ తేదీన జిల్లాలో రెండో విడతలో గ్రామపంచాయతీ ఎన్నికలు జరిగే ధర్మసాగర్, హసన్ పర్తి, ఐనవోలు, వేలేరు, పరకాల ఎంపీడీవోలు, నోడల్ అధికారులతో జిల్లా కలెక్టర్ టెలీ కాన్ఫరెన్స్ను నిర్వహించారు.

ఆయా మండల కేంద్రాలలో డిస్ట్రిబ్యూషన్ రిసెప్షన్ సెంటర్లను ఏర్పాటు చేసి గ్రామ పంచాయతీల వారీగా పోలింగ్ కేంద్రాలకు పోలింగ్ సిబ్బంది కేటాయింపు, పోలింగ్ సామగ్రి పంపిణీ, ఎన్నికల సిబ్బందికి భోజన వసతి, తాగునీరు, తదితర ఏర్పాట్ల గురించి ఎంపీడీవోలు కలెక్టర్ కు వివరించారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ స్నేహ శబరీష్ మాట్లాడుతూ గ్రామ పంచాయతీల వారీగా సర్పంచ్ వార్డు స్థానాల బ్యాలెట్ పేపర్లను సంబంధిత మండలాల ఎంపీడీవోలు, ప్రత్యేకాధికారులు, ఎన్నికల రిటర్నింగ్ అధికారులు సరిగా ఉన్నాయా లేదా అని తప్పనిసరిగా చెక్ చేసుకోవాలని సూచించారు. మండల కేంద్రాలలో ఏర్పాటు చేసే డిస్ట్రిబ్యూషన్ రిసెప్షన్ కేంద్రాలలోగ్రామపంచాయతీలకు సంబంధించి పోలింగ్ కేంద్రాల వారిగా ఏర్పాట్లు పూర్తి చేయాలని ఆదేశించారు. డిఆర్సి లలో పోలింగ్ సిబ్బందికి సరిపోయే విధంగా టేబుల్స్, కుర్చీలు, టెంట్లు వేయించాలని అన్నారు. పోలింగ్ సిబ్బందికి ఇబ్బందులు కలగకుండా ఫర్నిచర్ ఏర్పాటు చేయాలని, పోలింగ్ కేంద్రాల వివరాలను తెలిపే విధంగా సైన్ బోర్డులను ఏర్పాటు చేయాలన్నారు. డిస్ట్రిబ్యూషన్ రిసెప్షన్ కేంద్రాలతో పాటు, పోలింగ్ కేంద్రాలలో ఎన్నికల సిబ్బందికి మంచి భోజనం అందించాలని తెలిపారు. పోలింగ్ కేంద్రాలలోనూ ఓటర్లకు, ఎన్నికల సిబ్బందికి ఏర్పాట్లను పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు.ఈ సందర్భంగా జిల్లా పంచాయతీ అధికారి లక్ష్మీ రమాకాంత్, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి మేన శ్రీను ఎంపీడీవోలకు పలు సూచనలు చేశారు. ఈ టెలీ కాన్ఫరెన్స్లో ధర్మసాగర్, హసన్ పర్తి, ఐనవోలు, వేలేరు, పరకాల ఎంపీడీవోలు అనిల్ కుమార్, సుమనవాణి, నర్మద, లక్ష్మీ ప్రసన్న, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# తుంగూరు అభివృద్ధి నా లక్ష్యం..

**ప్రచారంలో దూసుకెళ్తున్న తుంగూర్ యువరైతు....**

**ఎవరి నోట ఉన్న ఒకటే మాట తిరుపతి విజయం ఖాయం.**

**ఆశీర్వదించండి గెలిపించండి అభివృద్ధి చేసి చూపిస్తా.**



**బీర్ పూర్, డిసెంబర్ 11 (ప్రజా జ్యోతి):** జగిత్యాల జిల్లా బీర్ పూర్ మండలంలో ని మేజర్ గ్రామపంచాయతీ తుంగూర్ పంచాయతీ ఎన్నికలు ఒక మినీ సంగ్రామన్ని తలపిస్తున్నాయి. తుంగూరు గ్రామంలో ఒక సాధారణ యువరైతుగా పోటీలో గెలిచిన యువరైతు ఆడెపు తిరుపతి తుంగూరు అభివృద్ధి నా లక్ష్యం అంటూ ప్రచారం చేస్తూ విజయం దిశగా దూసుకెళ్తున్నారు. గ్రామంలో ఎవరి నోట విన్న తిరుపతి విజయం ఖాయం అనే మాట మాత్రమే ఈ సందర్భంగా తిరుపతి మాట్లాడుతూ గతం లో నా భార్య మల్లీశ్వరి ని యం.పి.టి.సి గా గెలిపించారు. ఎంపీటీసీ పదవిలో అచ్చి రాని నిధులతో నాకు సాధ్యమైనంత అభివృద్ధి పనులు చేసి ప్రజలందరికీ అందుబాటులో ఉండి ఎవరి నుండి ఏం ఆశించకుండా ప్రజాసేవ చేసుకున్నమని తెలిపారు.ఇప్పుడు సర్పంచ్ అభ్యర్థి గా మరోసారి ప్రజల కష్టాలు తెలిసిన రైతుబిడ్డగా ఒక యువ రైతుగా సర్పంచ్ పదవి పోటీదారుగా మీ ముందుకు వస్తున్నామని అవకాశం ఇవ్వండి కత్తెర గుర్తుకు ఓటు వేసి నన్ను భారీ మెజార్టీతో గెలిపించండి అని తెలిపారు. నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ గ్రామంలో ఉండి ప్రజాసేవ చేస్తా అని . గ్రామానికి సంబంధించి మేనిఫెస్టోలో ఇచ్చిన అన్ని హామీలను నెరవేరుస్తానని హామీ మేనిఫెస్టోలో ఇచ్చిన హామీల్లో గ్రామపంచాయతీ భవన నిర్మాణం చేపిస్తానని, మహిళా సంఘ భవనం, విలేజ్ యూత్ కమిటీ ఏర్పాటు, ఆడపిల్ల పెళ్ళికి 5016, డ్రైనేజీ నిర్మాణం, రైతుల కష్టాలు తీర్చడానికి సొసైటీ ఏర్పాటు చేపిస్తానని ఇచ్చిన హామీని నిలబెట్టుకుంటానని తెలిపారు. ఇప్పటివరకు ప్రచారంలో ప్రజల నుండి వస్తున్న మద్దతుకు ధన్యవాదములు అని ముఖ్యంగా యువత ద్వారా నాకు మద్దతు తెలుపు నా విజయానికి చేరువగా తీసుకెళుతున్న ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదములు అని తెలిపారు. గ్రామంలో ఎవరి నోట విన్న యువ ప్రభంజనమే సాగుతుందని రాజకీయ విశ్లేషకుల ద్వారా తెలుస్తున్న సమాచారం. యువరైతు విజయాన్ని అడ్డుకోవాలని అడ్డదారులు తొక్కుతు చేసే ప్రయత్నాలు ఇంకా తిరుపతిని విజయానికి చేరువ చేస్తున్నాయని ప్రజల ద్వారా తెలు స్తుంది. ఒక సాధారణ యువరైతు ఇంతటి ఆదరాభిమానాలతో యువకులలో ప్రజలలో ప్రేమాభిమానాలతో విజయం వైపుగా దూసుకెళ్తూ సర్పంచ్ గా గెలవబోతున్నాడని గ్రామంలో మొట్టమొదటి యువ సర్పంచ్ గా చరిత్ర సృష్టించబోతున్నాడని రాజకీయ విశ్లేషకులు ద్వారా అందుతున్న సమాచారం.

# పోలింగ్ తీరుని పరిశీలించిన అబ్సర్వర్, కలెక్టర్



**జనగామ జిల్లా ప్రతినిధి, డిసెంబర్ 11 (ప్రజాజ్యోతి) :** మొదటి విడత గ్రామపంచాయతీ ఎన్నికల పోలింగ్ లో భాగంగా చిల్పూర్, స్టేషన్ఘన్పూర్, రఘునాథపల్లి, జాఫర్గడ్, లింగాల ఘణపురం మండలాల్లో జరుగుతున్న మొదటి విడత పోలింగ్ తీరుని ఎన్నికల అబ్జర్వర్ రవి కిరణ్, జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ గురువారం పోలింగ్ సరళిని క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. కలెక్టరేట్ నుండి వెబ్ కాస్టింగ్ ద్వారా వివిధ మండలాల పోలింగ్ సరళిని పరిశీలించారు. అనంతరం లింగాల ఘనపూర్ మండలం నెల్లుట్ల, రఘునాథ్ పల్లి మండలం నిడిగొండ గ్రామ పంచాయతీ పరిధిలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాన్ని సందర్శించారు. ఓటరు జాబితాలో ఓటర్ల క్రమ సంఖ్య సరిచూసుకొని ఓటింగ్ ప్రక్రియను నిర్వహించాలని ప్రిసైడింగ్ అధికారులకు సూచించారు. పోలింగ్ నిర్వహణను, ఏర్పాట్లను పరిశీలించి సిబ్బంది కి తగు సూచనలు ఇచ్చారు. ఆయా పోలింగ్ కేంద్రాల్లో ఓటింగ్ శాతం ఎప్పటికప్పుడు నిర్దేశిత ఫార్మాట్లో నమోదు చేయాలనీ స్టేజ్ 2 రిటర్నింగ్ అధికారిని ఆదేశించారు. మధ్యాహ్నం ఒంటి గంటలోపు పోలింగ్ కేంద్రం ఆవరణలో ఓటు వేసేందుకు క్యూలో ఉన్న వారందరికీ ఓటు సద్వినియోగం చేసుకునేందుకు అవకాశం కల్పించాలన్నారు. కాగా ఉదయం 9 గంటల వరకు 20.99 శాతం పోలింగ్ 11 గంటల వరకు 47. 92 శాతం పోలింగ్ నమోదు అయ్యింది.

## జఫర్ గడ్ మేజర్ గ్రామ పంచాయితీ సర్పంచ్ గా గెలుపొందిన స్వతంత్ర అభ్యర్థి కుల్లా మోహన్ రావు



**ప్రజాజ్యోతి జఫర్ గడ్**

జఫర్ గడ్ మేజర్ గ్రామ పంచాయితీ సర్పంచ్ గా స్వతంత్ర అభ్యర్థి కుల్లా మోహన్ రావు గెలుపొందారు. కాంగ్రెస్ బలపరిచిన అభ్యర్థి అన్నెబోయిన బిక్షపతి పైన భారీ మెజారిటీ తో గెలుపొందారు మొత్తం పోలైన ఓట్లు 3716 కాగా కుల్లా మోహన్ రావు 2132 ఓట్లు రాగా తన సమీప అభ్యర్థి అన్నెబోయిన బిక్షపతి కి 1364 ఓట్లు వచ్చాయి మోహన్ రావు 768 భారీ ఓట్ల మెజారిటీ తో విజయం,అదే విధంగా బిజెపి అభ్యర్థి కాల్వ రవి 50,రాగా, స్వతంత్ర అభ్యర్థి మాతారాసి కృష్ణం రాజు కు 47,బి ఆర్ ఎస్ అభ్యర్థి కి 19 ఓట్లు పోలైనవి . చెల్లని ఓట్లు 104 ఉన్నాయి. గ్రామ ఉప సర్పంచ్ గా బి ఆర్ ఎస్ బలపరిచిన 2వ వార్డు సభ్యుడు కొత్వాల్ కుమార్ ఎన్నికయ్యారు.